మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 26.4.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 16+4 Pages: 16+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 321 ‖ వెల (Price) రూ.6.50

త్రయోదశి

శనివారం, సూర్యోదయం: 5-53, సూర్యాస్తమయం: 6-35. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి ఉదయం 8-28 వరకు, తదుపరి చతుర్దశి. నక్షత్రం: ఉత్తరాభాద్ర ఉదయం 6-27 వరకు, తదుపరి రేవతి తెల్లవారుజామున 3-38 వరకు. వర్జ్యం: సాయంత్రం 5-01 నుంచి సాయంత్రం 6-26 వరకు. రాహుకాలం: ఉదయం 9-03 నుంచి ఉదయం 10-38 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 5-53 నుంచి ఉదయం 6-44 వరకు. అమృతకాలం: రాత్రి 1-31 నుంచి రాత్రి 2-56 వరకు. శని త్రయోదశి.



ఇస్రో మాజీ చైర్మన్

## కస్తూరి రంగన్ కన్నుమూత

వృద్ధాప్య సమస్యలతో బెంగళూరులో మృతి

రాష్ట్రపతి, ప్రధాని సహా పలువురి సంతాపం

› 7




# ఓరుగల్లులో గులాబీ హోరే

### పయనమవుతున్న పల్లె-పట్నం.. కనీవినీ ఎరుగని రీతిలో రజతోత్సవ సభ.. దశ-దిశ చూపించేలా కేసీఆర్ సందేశం




మహబూబ్‌నగర్ మండలం వెంకటాపూర్‌లో బీఆర్ఎస్ సభ వాల్ పోస్టర్‌లో ఉన్న కేసీఆర్ చిత్రపటానికి దండం పెడుతున్న వృద్ధురాలు చిన్న పోశమ్మ

## ప్రత్యేక ఇంటర్వ్యూలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- కేసీఆర్ ప్రసంగం కోసం ప్రజల ఎదురుచూపులు
- కాళేశ్వరంపై కమిషన్ నివేదికలంటూ లీకులు
- ఫిరాయింపుదారులను మళ్లీ పార్టీలోకి తీసుకుంటే బీఆర్ఎస్ కార్యకర్తలను అవమానించినట్టే..
- దేశవ్యాప్తంగా మోదీ, బీజేపీ ప్రభ తగ్గుతున్నది
- పహల్గాంను రాజకీయానికి వాడుకోవడం నీచం
- మేం స్పిరిచువల్లీ హిందూ.. పొలిటికల్లీ కాదు
- ఒక జాతీయ పార్టీని నమ్మి ఇప్పటికే మోసపోయినం
- మరో ఢిల్లీ పార్టీని నమ్మితే పూర్తిగా మోసపోతం: కేటీఆర్

**1300** ఎకరాల్లో ఏర్పాట్లు

సాయంత్రం 5 గంటల నుంచి 6.30 గంటల వరకు సభ

**1500** మంది వలంటీర్లు

**3000** అందుబాటులో బస్సులు

**25** టోయింగ్ వెహికిల్స్

10 లక్షల వాటర్ బాటిళ్లు, 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు రెడీ

ఉద్యమ పార్టీగా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ కోసం అనేకసార్లు పదవులను త్యజించినం. తెగించి కొట్లాడి గమ్యాన్ని ముద్దాడినం. అన్ని రంగాల్లో అట్టడుగున ఉన్న రాష్ట్రాన్ని అన్నింటా ముందు నిలిపినం. కాళేశ్వరంలాంటి మహత్తర ప్రాజెక్టు నిర్మించి గోదావరి నీళ్లను బీళ్లకు మళ్లించినం. 17 నెలల కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలను ఎత్తిచూపినం. ప్రజల పక్షాన పోరాడినం. హైడ్రా, మూసీ బాధితులకు అండగా నిలిచినం. హెచ్‌సీయూ, లగచర్ల వంటి అంశాల్లో బాధితుల పక్షాన కొట్లాడినం. అందుకే పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం తొణికిసలాడుతున్నది. మళ్లీ అధికారంలోకి వస్తామనే ఆత్మవిశ్వాసం కనిపిస్తున్నది. - కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 25 (నమస్తే తెలంగాణ): 'వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న పండుగలా బీఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహించి చరిత్ర సృష్టిస్తాం. సభ కోసం కనీవిని ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేసినం. తెలంగాణ ఇంటి పార్టీ నిర్వహిస్తున్న జనజాతరకు పెద్ద ఎత్తున తెలంగాణ ప్రజలు హాజరై విజయవంతం చేయాలి' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు పిలుపునిచ్చారు. ఈ సభలో కేసీఆర్ చేసే ప్రసంగం కోసం యావత్ తెలంగాణ సమాజం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నదని చెప్పారు. దేశ చరిత్రలో నిలిచిపోయేలా సభలను నిర్వహించడంలో బీఆర్ఎస్, పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు ఇప్పటికే పేరున్నదని, ఇప్పుడు మరో చారిత్రక సభను వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో నిర్వహించబో › 2వ పేజీలో





తూప్రాన్ ఆటోడ్రైవర్

## కన్నుమూత

ఉపాధి కరువై వారం క్రితం గడ్డి మందు తాగిన బాబు

సికింద్రాబాద్ గాంధీ దవాఖానలో కన్నుమూత › 7

రేవంత్‌దే బాధ్యత అని యూనియన్ నేతల ఆగ్రహం

ఇప్పటికే రాలిన మట్టిపూలు **484**

## పంట చేతికి రాక.. అప్పులు తీర్చలేక

గడ్డి మందు తాగి పత్తి రైతు ఆత్మహత్య

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్లారంలో విషాదం › 7

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | | |
|---|---|---|
| ₹ 60 | Ex Farm Live Bird kg: 120 | Dressed with Skin kg: 206 |
| | Retail Live Bird kg: 142 | Skin Less kg: 234 |

Conditions Apply.
Issued in the interest of consumers




